# వ్యవసాయ క్షేత్రంలో హెలికాప్టర్



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వనిపాకల గ్రామ శివారులోని ఒక వ్యవసాయ క్షేత్రంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన విమానం గురువారం అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. ఇటీవల విజయవాడలో కురిసిన భారీ వర్షాల భారీన పడిన బాధిత ప్రజలను ఆదుకునేందుకు రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ నగరం నుండి గత వారం పలు హెలికాప్టర్‌లు బయలుదేరి వెళ్ళాయి. అక్కడ బాధితులకు సేవలందించడం పూర్తి కాగా అక్కడి నుండి నేడు జైపూర్‌కు తిరుగు పయనమయ్యాయి. కాగా అందులోని ఒక హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం ఏర్పడగా అత్యవసరంగా దిగాల్సిన పరిస్థితి తలెత్తడంతో వనిపాకల శివారులోని వ్యవసాయ క్షేత్రంలో పైలట్ సురక్షితంగా దింపారు. ఈ సంఘటనలో ఎవరికి కూడా ఎలాంటి నష్టం ఏర్పడలేదు. కాగా హెలికాప్టర్ ల్యాండ్ అయిన విషయాన్ని తెలుసుకున్న ఈ ప్రాంత ప్రజలు తరలివచ్చి హెలికాప్టర్‌ను వీక్షించారు. దాని దగ్గర నిల్చుని ఫోటోలు దిగారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 06 సెప్టెంబరు, 2024 | పేజీలు : 04


# ప్రతిష్టకు సిద్ధమవుతున్న గణపతి విగ్రహాలు

## మండలపాల ఏర్పాట్లలో నిర్వహకులు నిమగ్నం

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి:** చవితి పండుగ రానే వచ్చింది... మరో 24 గంటల్లో విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం ప్రారంభం కానుంది. ఇప్పటికే నిర్వహకులు మండపాల ఏర్పాట్లు, అలంకరణ పనుల్లో నిమగ్నమయ్యారు. వివిధ ప్రాంతాల్లో కొనుగోలు చేసిన గణనాథులు మండపాల వద్దకు తరలిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసులు శాంతి సంఘం సమావేశాన్ని నిర్వహించి కమిటీ సభ్యులకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. చవితి నవరాత్రి ఉత్సవాలు రేపటి నుండి ప్రారంభం కానుంది. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా దాదాపు 3వేలకుపైగా విగ్రహాలను భక్తులు ప్రతిష్టించనున్నారు. పట్టణం నుండి పల్లేల వరకు చిన్నా పెద్ద తేడా లేకుండా కుల మతాలకు అతీతంగా గణనాథున్ని ప్రతిష్టించి అత్యంత భక్తిశ్రద్ధలతో కొలవనున్నారు. భక్తుల తాటికి అనుగుణంగా సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రాంతాల్లో విగ్రహాల తయారీదారులు గత మూడు మాసాల నుండే విగ్రహాలను తయారు చేయడం మొదలు పెట్టారు. భక్తుల అభిరుచులకు అనుగుణంగా వివిధ రూపాల్లో గణనాథున్ని 3ఫీట్ల ఎత్తు నుండి మొదలుకోని 30 ఫీట్ల విగ్రహాలను తయారు చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. ఇప్పటికే అనేక మంది భక్తులు వారి వద్దకు వచ్చి విగ్రహాలను కొనుగోలు చేసి తరలించేందుకు సిద్ధంగా ఉన్నారు. మరి కొంత మంది వ్యాపారులు హైదరాబాద్, విజయవాడ లాంటి మహానగరాల నుండి తయారైన విగ్రహాలను ఆయా పట్టణ ప్రాంతాలకు తరలించి అమ్మకాలు జరుపుతున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వారి ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా రూ. 5వేల నుండి రూ. లక్ష 50వేలకుపైగా వెచ్చించి విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు. మండలపాల ఏర్పాట్లలో నిర్వహకులు నిమగ్నం గణపతి విగ్రహాల ప్రతిష్టకు మండపాల నిర్మాణ ఏర్పాట్లలో నిర్వహకులు నిమగ్నమయ్యారు. పోలీసులు వారి ఆదేశాలకు అనుగుణంగా ముందుగానే అనుమతులు పొంది తమ తమ ప్రాంతాల్లో ఏర్పాట్లు మొదలు పెట్టారు. మండపాల ఏర్పాట్లు కూడా కమిటీ సభ్యులు అలంకరణ, లైటింగ్, సౌండ్ సిస్టంకు లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. అకాల వర్షాలు కురుస్తుండడంతో ఏలాంటి ఇబ్బందులు జరగకుండా మండపాల వద్ద వాటర్ ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు చేస్తున్నారు.



# లేబర్ ఇన్సూరెన్స్ చెక్కులు అందజేత



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన పరిహారం కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా ఇస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు లేబర్ ఇన్సూరెన్స్ చెక్కులను పంపిణీ చేశారు. కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌కు అంజయ్య రోడ్డు ప్రమాదంలో మరణించడం ఆయన భార్య రాజ్యాంకు రూ. 2లక్షలు, కుమారుడు రామరాజుకు 1.10లక్షలు, కుమార్తె మణికంతకు 3లక్షలు మొత్తం 6.10లక్షల చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలోని సిబ్బంది ప్రతి ఒక్కరు బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదును పరిశీలించి మాట్లాడారు. ప్రతి సిబ్బంది ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని, రైతు రుణమాఫీపై రైతుల సందేశాలను తీర్చేందుకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను రోజువారి కాల్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జగదీష్ కుమార్, సందీప్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు ఒక వరం



**చెక్కులను పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం**

**ప్రజాపక్షం/వలిగొండ :** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరం లాంటిదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండల వ్యాప్తంగా మంజూరైన 118 కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగ పడుతుందని, ఈ పథకం వారికి ఒక వరం లాంటిదని అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు 38 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ఆయన పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఎంపిడిఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం స్తానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేలా కృషి చేయాలన్నారు. బడుగు, బలహీనవర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, నాయకులు జిందా, శంకర్‌రెడ్డి, తిప్పన రవీందర్‌రెడ్డి, మంద సైదులు, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలి



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెలువర్తి గ్రామ అభివృద్ధికై నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి తన క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు హై స్కూల్ కు ప్రహరీ గోడ, మరియు స్వీపర్, అటెండర్ లను నియమించాల్సిందిగా, అదే విధంగా గ్రామం నుండి వివిధ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, గ్రామంలో వెయ్యి మీటర్ల సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.గ్రామంలో తాగునీటి సమస్యను తీర్చడానికి నీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ కల్లూరి చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** బావి వెలుగుల మార్గదర్శి గురువు అని ఎంజీ యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మీషన్, కామర్స్ ప్రొఫెసర్ ఆకుల రవి అన్నారు. గురువారం గురుపూజోత్సవం సందర్భంగా విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెల్ల ధనుంజయ అధ్యక్షతన కళాశాలలో ఆయన సర్వేపల్లి రాదాకృష్ణ జయంతిని నిర్వహించగా చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**నందికొండః** నందికొం డ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హిల్ కాలనీలో ఉన్న సెయింట్ జోసఫ్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మత్తినా ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత మదర్ థెరీసా కు, సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో సిస్టర్ క్లారా,ఉపాధ్యాయులు మరియ కుమారి, శివకుమార్, జానకి, శిరీష, ఫహిమ,ప్రవీణ,రాణి, సైదమ్మ, ఫర్హీన్, అస్మ, బాలామణి,శాంతి.తదితరులు పాల్గొన్నారు.



**సూర్యాపేట :**ప్రతి విద్యార్థి జీవితంలో గురువు పాత్ర ఎంతో కీలకమైందని సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పెరుమాండ్ల యాదయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవరణంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం కళాశాల అధ్యాపకులను ప్రిన్సిపల్ యాదయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు వివిఎస్ ప్రసాద్, వాసు, సైదులు, గురువయ్య, బషీరున్నీసా బేగం, నవీన్, ప్రవీణ్, దివ్య, శ్రీనివాస్, లలిత, జ్యోతి, కృష్ణ, శంకర్ ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



**తుంగతుర్తి:** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని శ్రీ విద్యాభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ చేపూరి కృష్ణయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ విద్యాభారతి పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి మల్లయ్య, డైరెక్టర్లు కోటా వెంకటగోపాల్, ఎండి నజీర్‌తో పాటు ఉపాధ్యాయులు, లింగమూర్తి, అంబటి రమేష్, సురేష్, సరిత, స్వప్న పాల్గొన్నారు.



**రామన్నపేట:** మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య ముఖ్య అతిథిగా హాజరై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీ హ్యాండ్లూమ్స్ అధినేత తూడి మురళీధర్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విఠలాచార్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.సురేందర్, ఏఏపీసీ ఛైర్మన్ కూరెళ్ల ఉదయరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**... ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ...**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోని ఉపాధ్యాయులందరు విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అలనంతరం నూతనంగా జాయిన్ అయిన ఉపాధ్యాయులను ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు బాబు, అనిత, సునీత, లక్ష్మి , నీలిమా, వెంకటేశ్వర్లు, కిషన్, రవీందర్, శ్రీనివాస్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



**నేరేడుచర్లః** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1987/1988 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను వారి ఇండ్ల వద్దకు వెళ్లి సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో కురవెళ్ల సత్యం, గూడురు చంద్రయ్య, కందిబండ సైదయ్య,సురేష్,అశోక్ పాల్గొన్నారు.



**చింతపల్లి:** మండల పరిధిలోని ఎంపిపిఎస్ కుర్మపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి గురుపూజోత్సవం సందర్భంగా తన సొంత ఖర్చులతో యాభైమంది విద్యార్థులకు గురువారం టై, బెల్టులు, ఐడి కార్డులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఆయన చిత్రా పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, నారాయణరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి చైతన్య, వై ప్రణీత, వి ఆశారాణి, సిహెచ్ రాధా, విద్యార్థులు పాల్గొన్నారు.



**గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గురువారం మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా స్థానిక ఎంపిపిఎస్ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో ఆరు సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిని నిర్వహించిన రాంనర్సయ్యకు వీడ్కోలు, హైస్కూల్ హెచ్ఎం, ప్రైమరీస్కూల్ హెచ్ఎంలకు స్వాగతం పలుకుతూ అంగన్‌వాడీ టీచర్ రేణుక, స్వీపర్ రమేష్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



**చిట్యాలః** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం రోజున మండలంలోని అన్ని ప్రభుత్వ, పాఠశాలల్లో ఘణంగా జరుపుకున్నారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజును జరుపుకునే ఈ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. యాజమాన్యాలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు మెమోంటోలు అందజేసి, శాలువాలతో సత్కరించారు.



**కొండమల్లేపల్లి:** భారత మాజీ రాష్ట్ర పతి, తత్వవేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.




**కోదాడః** ఉపాధ్యాయులు అందించే విద్యాబుద్ధులే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అని మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి ఆచార్య. సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు పాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, లింగయ్య లను పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి మెమోంటో, శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



**మోటకొండూర్:** తరగతి గదిలో అజ్ఞానం అనే చీకటిని తొలగించి విజ్ఞానం అనే వెలుగులను నింపే వారే గురువులని ప్రెసిడెన్సి విద్యా సంస్థల ఛైర్మన్ తీగల జయలక్ష్మి అన్నారు.ఆమే గురువారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డి గూడెం మానస విద్యామందిర్ పాఠశాల లో జరిగిన వేడుకలలో పాల్గోని మాట్లాడుతూ ఉపాధ్యాయులు భవిష్యత్తు తరాలను సమాజంలో మంచి లక్ష్యాల వైపు నడిపిస్తారని అన్నారు.ఉపాధ్యాయులు నిత్య విద్యార్థి అని , అన్ని రంగాల్లో మేధా సంపత్తి తయారు కావాలంటే ఉపాధ్యాయుల కృషి ద్వారానే జరుగుతుందన్నారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకోని విద్యార్థులచేసెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహించారు. అనంతరం రాయిగిరిలోని సహృదయ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉపాధ్యాయులచే అన్నదానం కార్యక్రమం నిర్వహించి వృద్ధాశ్రమానికి మా విద్యాసంస్థల నుంచి సహకారం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ కళ్లెం మహిపాల్ రెడ్డి, ప్రెసిడెన్సీ విద్యా సంస్థల ప్రిన్సిపల్స్ జోజప్ప, వెంకటేశ్వర్లు, జోసఫ్, రాణి, సుహాసిని, ప్రియాంక, పద్మ, మాధవి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**చండూరుః** చండూరు మున్సిపాలిటీ లోని సన్‌షైన్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురష్కరించుకొని పాఠశాలలోని ఉపాధ్యాయులను సత్కరించి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవికాంత్ , వైస్ ప్రిన్సిపాల్ వినయ్ కుమార్, లతీఫ్ పాష, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**దేవరకొండ:** పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బీసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డా. చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భాస్కరాచారి, బ్రహ్మచారి, అంజయ్య, సత్యం, బుచ్చయ్య, కోటేశ్వర్‌రావు, సంతోష్, మోహన్‌బాబు, రాములు, కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



**మునగాలః** భావిభాతర పౌరులను తీర్చి దిద్దే గురుతర బాధ్యత చేపట్టిన సమాజానికి వెన్నెయిక అయిన ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైదని ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని సాయి గాయత్రి విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ఉపాధ్యాయ వృత్తి ప్రాముఖ్యతను వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**తిరుమలగిరి:** మండలంలోని తాటిపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు తండు భాస్కర్, డాక్టర్ మేడబోయిన లింగయ్య, కె సంతోష్, ఎస్ బాలకృష్ణ, ఎన్ వెంకన్న, వెంకటేశ్వర్లు, పి రాజీవ్, స్వప్న, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.



**తుర్కపల్లి:**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ విద్యా సంవత్సరంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎన్నికైన పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బల్ల దామోదర్ రావు ను సన్మానించారు.అనంతరం ఉపాధ్యాయులను, ఏఎంసి చైర్మన్ లను విద్యార్థులు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు దేసా శ్రీనివాసచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్, జ్యోతి, చింతలపూడి విగ్నేశ్వర రావు, శ్రీరాంభట్ల మాధురి ,భాషట్టి విష్ణు, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ ,ఆదరాసుపల్లి వెంకట లక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.



**తుర్కపల్లి:** మండలం కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్ లో సాంస్కృతిక కార్యక్రమాలలో ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల యొక్క ప్రాధాన్యత,విద్య యొక్క ప్రాముఖ్యత ను విద్యార్థిని విద్యార్థుల కు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



**ఆత్మకూర్ (యం):** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా జడ్.పి.హెచ్.ఎస్ కొరటికల్ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా పూలమాలలు , శాలువా లతో సన్మానించారు. చీకటిని పారదోలే విద్యను అందించే గురువులకు సమాజం ఉన్నత స్థానంలో గుర్తిస్తుందని అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్పర్సన్ ఎం.సత్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి.వెంకన్న ,ఉపాధ్యాయులు స్వామి,రవి,వరప్రసాద్, శ్రీనివాస చారి,అనురాధ,వెంకటేశంలను సన్మానించారు.



**భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్‌స్కూల్లో ఘనంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తమ తమ గురువులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్‌విశ్వనాథం,వంగూరిస్వాతి,మురళి,పాషా,లావణ్య,తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జంగాల కాలనీలో వైద్య శిబిరం



**ప్రజాపక్షం/హాలియాః**హాలియా మున్సిపాలిటీలోని 12వ వార్డు జంగాల కాలనీలో జ్వరాలతో అల్లాడిపోతున్న ప్రజల ఇబ్బందులు గుర్తించిన వైద్య అధికారులు బుధవారం వైద్య శిబిరం నిర్వహించి కాలనీవాసులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. 12వ వార్డు కౌన్సిలర్ హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రామకృష్ణ మాట్లాడుతూ వర్షాకాలంలో మా చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఏమాత్రం అపరిశుభ్రత ఉన్న వ్యాధులు చుట్టూ ముడతాయని చెప్పారు. గత వారం రోజులుగా కాలనీలో డెంగ్యూ, మలేరియా, జ్వరాలు వచ్చి కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన వార్డు కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి స్పందించి వైద్యాధికారులకు విషయాన్ని తెలియజేశారు. దీంతోపాటు ఆ కాలనీవాసులు అందరికీ వైద్య పరీక్ష చేయాలని కోరడంతో మండల వైద్య సిబ్బంది స్పందించి కాలనీలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. కాలనీలో ఉన్న అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న ప్రజలకు మందులు పంపిణీ చేశారు.

## మత్స్యగిరి దేవస్థాన రోడ్డుకు మరమ్మతులు



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం వెంకటాపురం లోని శ్రీ మత్స్యగిరి దేవస్థానం కు వెళ్లడానికి ఉన్న మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతినడంతో దేవస్థానానికి వెళ్లాల్సిన బస్సుకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుండంగా మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ కొత్త వెంకటేశం తన సొంత నిధుల నుండి 10వేల రూపాయలను వెచ్చించి జెసిబితో గురువారం రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టారు.

## మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/హాలియాః** హాలియా మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామదుర్గారెడ్డిని హాలియా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.గురువారం మధ్యాహ్నం హాలియా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో హాలియా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమిషనర్‌ని సన్మానించారు.ఆయన వెంట హాలే మున్సిపల్ చైర్ పర్సన్ సలహాదారు ఎడవల్లి నరేందర్ రెడ్డి, నామని సుధాకర్, బాబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయరాలు అవార్డు కు ఎంపికైన శిరీష

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన సి.హెచ్. శిరీష ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందించే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.తరగతి గదిలో విద్యార్థులకు బోధనలో మెళుకువలు విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిని కలిగిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేయడమే తన లక్ష్యంగా పెట్టుకున్నాను అని శిరీష తెలిపారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడంతో గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## మట్టి వినాయకులకు ప్రాధాన్యతనివ్వండి



**ప్రజాపక్షం/చిట్యాలః** వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలలో మట్టి వినాయకుల ప్రతిష్టాపనకు నిర్వాహకులు ప్రాధాన్యతనివ్వాలని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి సూచించారు. మున్సిపాలిటి కేంద్రంలో మున్సిపల్ ఆవరణలో గురువారం కమీషనర్ వీరేందర్‌తో కలిసి భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి హానీ చేసే రసయనాలతో తయారు చేసే వినాయక విగ్రహాల కారణంగా కాలుష్యం పెరిగిపోతున్న విషయం తెలిసి కూడా మనం తప్పు చేస్తున్నామని అన్నారు. క్రమ క్రమంగా వినాయక విగ్రహాలు మట్టివి మాత్రమే వాడటానికి ప్రయత్నించాలని చినవెంకట్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రెమిడాల లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్‌లలో సమస్యల పరిష్కారానికి కృషి



**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరి పట్టణంలోని పలు వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కరానికి కృషి చేయడం జరుగుతుందని భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మన వార్డుకు మన చైర్మన్ ప్రణాళికలో భాగంగా పట్టణంలోని స్థానిక 27వ వార్డు యందు గౌరవ చైర్ పర్సన్ శ్రీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు క్షేత్ర స్థాయిలో సంబంధిత వార్డు సభ్యులు, అధికారులు సిబ్బందితో వార్డు పర్యటన చేసి ప్రతి ఇంటిని సందర్శించి నేరుగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు చిన్నచిన్న సమస్యలు సకాలంలో పరిష్కారం కాకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడ్డి, వార్డు సభ్యులు నజిమా నస్రీన్ సలావుద్దీన్, అధికారులు, నాయకులు, వార్డు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



**ప్రజాపక్షం/మోటకొండూర్ :**గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మోటకొండూరు మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి సబ్ రిజిస్టర్ తాసిల్దార్ శాంతి లాల్ లు అన్నారు వారు గురువారం మండల కేంద్రంలోని సబ్ రిజిస్టార్ తహసిల్దార్ కార్యాలయంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, యువకుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సౌండ్ డీ జే లకు అనుమతులు లేవని పరిసర ప్రాంతాల వారికి ఇబ్బందులు కలవకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని గణేశుని ఏర్పాట్ల విషయాన్ని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి అనుమతి పొందాలని తెలిపారు పోలీస్ స్టేషన్లో అనుమతులను తీసుకోని వారికి ఉచిత కరెంటు వర్తించదని , 11 రోజులలో వినాయకుని నిమజ్జనం చేయాలని మండపాల వద్ద ఉత్సవ కమిటీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని తగు సూచనలు చేశారు కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరా,ఏ ఎస్ ఐ రవికుమార్, ఆర్ ఐ రామారావు,బోలగాని సత్యనారాయణ, నెమ్మాని సుబ్రహ్మణ్యం, చాడ శశిధర్ రెడ్డి, వివిద గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :**గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని తహసిల్దార్ శ్రీధర్, సిఐ ప్రభాకర్ రెడ్డిలు అన్నారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో యువజన సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేశుని మండపాల ఏర్పాటు కోసం నిర్వాహకులు పోలీసులు రూపొందించిన ఆన్ లైన్‌లో లింక్ ద్వారా తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సభ్యులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడొద్దని వారు తెలిపారు యువజన సంఘాల సభ్యులు పోలీసులకు సహకరించాలని కోరారు. గణేషున్ని మండపాలకు చేర్చేటప్పుడు, గణేష్ నిమర్జన కార్యక్రమాల్లో తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ఎస్త్ను రమేష్, ఎలక్ట్రిసిటీ ఏఈ మనోహర్ రెడ్డి,ఇరిగేషన్ ఏఈఈ శ్రీనివాస్,యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుర్రంపోడు:** ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులను జరుపుకోవాలని ఎస్ఐ వేమిరెడ్డి నారాయణరెడ్డి ఉత్సవ కమిటి సభ్యులకు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవ కమిటి సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఎటువంటి అవాంఛనీయ ఘనటలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు చూసుకోవాలని ఆయన తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పని సరిగా పోలీస్, విద్యుత్ సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మథర్ థెరిస్సా వర్ధంతి



**ప్రజాపక్షం/కోదాడ:** భారత దేశ ప్రజలకు మథర్ థెరిస్సా అందించిన సేవలు చీరస్మరణీయమని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ మథర్ థెరిస్సా సోషల్ ఆర్గనైజెషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని మున్సిపాలిటి ప్రాంగణంలో మథర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ పౌరసత్వం పొందిన తరువాత మిషనరీస్ ఆఫ్ చారిటిని కలకత్తలో స్థాపించి పేదలు, కుష్టు రోగులు, అనాథలకు ఆమె ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. యూనేటెడ్ ఫాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ వి యేషయా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాటోతు డేవిడ్ రాజు, సుందర్ రావు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల బహుమతి ప్రదానోత్సవం



**ప్రజాపక్షం/నేరేడుచర్లః** మండల స్థాయిలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి గురువారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ బహుమతులను అందచేశారు.క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిని క్రీడాకారులకు హుజూర్‌నగర్ డివిజన్ స్థాయిలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరితసైదిరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి, కౌన్సిలర్ సరిత, శ్రీనివాస్, సైదిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వన ముత్యాలమ్మ బోనాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని పాత ఎస్‌పి కార్యాలయం సమీపంలోని వన ముత్యాలమ్మ అమ్మవారికి కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్ళతో కల్లుగీసే గీత కార్మికులు బోనాలతో ర్యాలీగా తరలి వచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల సేవలో జనసమితి కార్యకర్తలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు ఆచార్య కోదండరాం పుట్టిన రోజు సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని వృద్ధ ఆశ్రమంలో జనసమితి కార్యకర్తలు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి వారికి సేవలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, నాయకులు కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ ఆన్‌లైన్ ప్రక్రియ గడువు పెంచాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్లః** రైతు రుణమాఫీ కానీ రైతుల పేర్లు నమోదు ప్రక్రియ సజావుగా జరగకపోవడంతో చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని రుణమాఫీ ఆన్‌లైన్ ప్రక్రియ గడువును పెంచాలని బిఆర్‌ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతులందరికి వందశాతం జరిగే చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రహదారుల నిర్మాణమే అభివృద్ధికి మార్గం



**ప్రజాపక్షం/హాలియా:** రహదారులు నిర్మిస్తేనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ సలహాదారు ఎడవల్లి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం హాలియాలోని 11 వ వార్డులో ఎస్ డి ఎఫ్ నిధులు రూ.6 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని గ్రామాలకు సిసి రహదారులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఏ ప్రాంతమైన రహదారులు సక్రమంగా ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని వారు చెప్పారు. హాలియాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకే తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ వర్ర వెంకట రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ మాసం



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆశాలకు, ఏఎన్ఎంలకు కన్ వర్ జెన్ మీటింగ్ నిర్వహించి అంగన్వాడీ సెంటర్‌లకు ఏఎన్ఎం, ఆశాలు జాయింట్‌గా సందర్శిన చేయాలని, పిల్లలను ప్రతి నెల బరువును అంగన్‌వాడీలో తీసేటప్పుడు ఆశాలు పాల్గొని తల్లులను అవగాహన కల్పించి పిల్లల బరువు పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ సందర్శనలు చేసి తల్లులకు తగు సూచనలు ఇవ్వాలని డా. హైమావతి వారికి తెలిపారు. బరువు పెరగని పిల్లలను ఎన్ఆర్‌సికి పంపాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వనజా, సిహెచ్‌వో వెంకటేష్, కరుణ, ఏఎన్ఎం పర్వీన్, స్వర్ణ, ఆశాలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని బూరుగడ్డ గ్రామంలో నల్ల చెరువును, వర్షాల మూలంగా మేటలు వేసిన పంట పొలాలను సిపిఎం బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.20వేల నష్ట పరిహారం ఇవ్వాలన్నారు.తెగిపోయిన రోడ్లను ఆర్అండ్‌బి అధికారులు తక్షణమే మరమ్మత్తులు చేయాలన్నారు. కార్యక్రమంలో పోసనబోయినహుస్సేన్,శీలంశ్రీను,చందాల భిక్షం,తదితరులు పాల్గొన్నారు.

## పోషకారంతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** సంపూర్ణవంతమైన పోషకారం తీసుకొని ప్రతి గర్భిణీ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. గురువారం పోషక మాసం సందర్భంగా తుర్కపల్లి మండలం మాదాపురం, పల్లెపహాడ్, గొల్లగూడెం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి తన బిడ్డ పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలని,బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు కచ్చితంగా తాగించాలని, బిడ్డకు ఆరు నెలలు నిండిన వెంటనే అనుబంధ ఆహారం అందించాలని,అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. ప్రతి గర్భిణి అంగన్వాడీ కేంద్రంలోనే ఒక పూట సంపూర్ణ భోజనం చేయడం వలన కడుపులో ఉన్నప్పటి నుండే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని బిడ్డకు ఆహారం అందించేటప్పుడు పరిశుభ్రత పాటించడం వలన ఎన్నో రోగాలను నివారించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శిల్పిని, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రుచిరా, డాక్టర్ రాహుల్ కుమార్, సిడిపిఓ స్వరాజ్యం రేకల, సూపర్వైజర్ నజీమున్నీసా, మాదాపురం అంగన్వాడి టీచర్లు జే బాలమణి, బి శంకరమ్మ, గొల్లగూడెం అంగన్వాడీ టీచర్ పద్మ, పల్లెపహాడ్ అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి, మోతీరామ్ తండా అంగన్వాడి టీచర్ పరమేశ్వరి, ఆయాలు రమ్య, షాహినీ, కేతమ్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జీవిత బీమా సంస్థ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భారతీయ జీవిత బీమా సంస్థ 68వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా భువనగిరి బ్రాంచ్ కి విచ్చేసినటువంటి సికింద్రాబాద్ సీనియర్ డివిజన్ మేనేజర్ మధుసూదన్ మేనేజర్ సేల్స్ నరసింహారావు భువనగిరి బ్రాంచ్‌కి విచ్చేయడం జరిగింది. వారికి భువనగిరి లీయాఫి నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏస్డియం మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేటటువంటి ఒక మహోన్నత మైనటువంటి సంస్థలో ఏజెంట్లు పనిచేస్తున్నారని మనం ఇలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలందించాలని దాంట్లో ప్రముఖ పాత్ర ఏజెంట్ మిత్రులు పోషిస్తున్నారని అన్నారు. ఈ



సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ బలరాం అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు, స్టాఫ్ మిత్రులు లియాఫీ భువనగిరి బ్రాంచ్ అధ్యక్షులు కరకాల సుదర్శన్, కార్యదర్శి గుగులోత్ వెంకన్న, జోనల్ నాయకులు వీరారెడ్డి, డివిజన్ నాయకులు గద్దె నరసింహ, అబ్బ గాని వెంకట్ గౌడ్, ఎదునూరి మల్లేశం, పెంట చంద్రమౌళి, శ్రీనివాస్ బండ వీరమల్లయ్య, చంద్రశేఖర్, అన్నం చంద్రకళ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకులకు దీటుగా పోచంపల్లి అర్బన్ బ్యాంక్ సేవలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకులకు ధీటుగా పోచంపల్లి అర్బన్ బ్యాంక్ సేవలు ఖాతాదారులకు అందిస్తుందని బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ తెలిపారు. ఆయన అధ్యక్షతన గురువారం 49వ బ్యాంక్ సర్వసభ్య సమావేశం కర్నాటి కళ్యాణ వేదిక లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కార్పొరేట్ బ్యాంకులకు పోటీగా అందిస్తున్న బ్యాంక్ సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరూ జాగరుకతతో ఉండాలని వ్యక్తిగత సమాచారాన్ని పిన్ నెంబర్లను ఓటీపీలను ఎవరితో పంచుకోవద్దని కోరారు. కాగా న్యూ ఇండియా ఇన్సూరెన్స్ వారి సౌజన్యంతో అందిస్తున్న జీజెపిఏ క్లైమ్ మొత్తం లక్ష రూపాయలు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన నోముల మల్లారెడ్డి శివారెడ్డి గూడెం వాసులకు అందజేశారు.ఈ కార్యక్ర



మంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం ఏలే హరిశంకర్ సురేపల్లి రమేష్, రాపోలు వేణు గుండు కావ్య కర్నాటి భార్గవి కొండమడుగు ఎల్ల స్వామి బ్యాంకు మాజీ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్ సీత దామోదర్ వ్యవస్థాపకులు కొండ శంకరయ్య సిద్ధగోని రంగయ్య గౌడ్ గత పాలకవర్గం సభ్యులు వ్యవస్థాపకులు పుర ప్రముఖులు ఖాతాదారులు వాటాదారులు వివిధ శాఖల మేనేజర్లు సిబ్బంది సీత సత్యనారాయణ భారత లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/వలిగొండ:** వలిగొండ మండలం పైల్వాన్ పురం గ్రామంలో గురువారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి రూ.3,50,000 సొంత నిధులతో గౌడ కులస్తుల ఆరాధ్య చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం మరియు నిర్మాణం పూర్తి ఖర్చులతో నిర్మించి గౌడ కులస్తులకు అందజేశారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ కు ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహావిష్కరణ చేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేట్ జంగారెడ్డి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ విగ్రహం ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా



నన్ను ఆహ్వానించినందుకు గాను పైల్వాన్ పురం గ్రామ గౌడ కులస్తులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పైల్వాన్ పురం గ్రామ గౌడ సంఘం పెద్దలు, గౌడ యువసేన గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జానారెడ్డికి సన్మానం

**ప్రజాపక్షం/హాలియా:** గురుపూజోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని సన్మానించారు.



గురువారం గురుపూజోత్సవ సందర్భంగా తమ రాజకీయ గురువు అయిన కుందూరు జానారెడ్డిని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమరు రాజకీయంగా ఈ స్థాయికి తీసుకొచ్చిన జానారెడ్డి తమకు రాజకీయ గురువు అయినందున గురుపూజోత్సవం పురస్కరించుకొని ఆయనను సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లం శ్రీనివాస్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుడు వెంకయ్య మృతి

**ప్రజాపక్షం/సూర్యాపేట (పెన్‌పహాడ్):** మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట



యోధుడు, సిపిఎం సీనియర్ నాయకులు మర్రిపెల్లి వెంకయ్య(80) గురువారం అనారోగ్యంతో మరణించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, నాయకులు ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యలపై వెంకయ్య ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అంతిమయాత్రలో ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలు పాడి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడ్డి అంజిబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ ఏర్పాటుకు వినతి

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం దుప్పెల్లి గ్రామం మధిర ఎర్రకాలువ గ్రామంలో రేషన్ కేంద్రాన్ని ఏర్పాటు



చేయాలని కోరుతూ గురువారం గ్రామ ప్రజలు స్థానిక తహశీల్దార్ కే శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముక్కెర లింగస్వామి మాట్లాడుతూ ఎర్రకాలువ గ్రామం నుండి దుప్పల్లి గ్రామం వరకు వెళ్ళుటకు రోడ్డు సరిగా లేక మూడు కిలో మీటర్ల దూరం వెళ్లలేక గ్రామ ప్రజలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, గ్రామంలో రేషన్ కేంద్రాన్ని ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముక్కెర ముత్తయ్య, ఎలుగు యాదయ్య, ఏలుగు మదార్, కీసరి యాదయ్య, కీసరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లె అంజయ్య మృతి బాధాకరం

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన పల్లె అంజయ్య మృతి బాధాకరం అని నల్గొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పడమటిపల్లి గ్రామంలో అంజయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి సుభాష్, శ్రీకాంత్‌రెడ్డి, తులసిరాం, బాలు తదితరులు ఉన్నారు.

## నూతన ప్రిన్సిపాల్‌గా శ్రీనివాస్‌రావు

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. కే. సురేష్‌కుమార్ ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన




స్థానంలో మోడల్ స్కూల్ పిజిటి మ్యాక్స్ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఏ. శ్రీనివాసురావు గురువారం నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్దికి కృషి చేస్తానని, విద్యార్థులలో ప్రతిభను వెలికితీసి ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ జాహెదా, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.